RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 174 | గురువారం,16, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-



## సాగర ప్రాంత ప్రధాన శక్తిగా భారత్

- సాగర ప్రాంత ప్రధాన శక్తిగా భారత్ దేశానికి విశ్వసనీయ, బాధ్యతాయుత భాగస్వామిగా గుర్తింపు
- ఇండో పసిఫిక్ ప్రాంత భద్రతకు సదా భారత్ మద్దతు
- ముంబయిలో ప్రధాని మోడీ ప్రకటన
- మూడు యుద్ధ నౌకల జల ప్రవేశం

ముంబయి : భారత్ సాగర ప్రాంత ప్రధాన శక్తిగా మారుతోందని, ప్రపంచంలో విశ్వసనీయ, బాధ్యతాయుత భాగస్వామిగా గుర్తింపు పొందుతోందని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రకటించారు. ముంబయిలో మూడు నౌకాదళ యుద్ధనౌకలను మూడింటిని జలప్రవేశం చేయించిన అనంతరం మోడీ ప్రసంగిస్తూ, సార్వకాలిక, భద్రమైన, సమ్మిళిత, సౌభాగ్య ఇండో పసిఫిక్ ప్రాంతాన్ని భారత్ ఎల్లప్పుడూ సమర్థిస్తున్నదని తెలియజేశారు. బుధవారం ప్రప్రథమంగా ఒక డిస్ట్రాయర్‌ను, ఒక ఫ్రిగేట్‌ను, ఒక జలాంతర్గామిని కలసికట్టుగా జల ప్రవేశం చేయించినట్లు ప్రధాని వెల్లడించారు. ఆ మూడూ 'భారత్ తయారీ' అని ఆయన తెలిపారు. 'ఆత్మనిర్భర్ భారత్' పథకం దేశాన్ని సుదృఢంగా, స్వయంపోషకంగా చేసిందని ప్రధాని చెప్పారు. 'మాదకద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రానికి భద్రత చేకూర్చడంలో మనం ప్రపంచ భాగస్వాములం కావాలి, సముద్ర ప్రాంతాన్ని సురక్షితం, సౌభాగ్యప్రదం చేయాలి. భారత్ ప్రధాన సాగరప్రాంత శక్తిగా మారుతోంది, విశ్వసనీయ, బాధ్యతాయుత భాగస్వామిగా గుర్తింపు పొందుతోంది' అని ఆయన పేర్కొన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత్ 'మొదటి స్పందనశక్తి'గా ఆవిర్భవించిందని ప్రధాని చెప్పారు. 'భూప్రాంత జలాలను, నౌకారవాణా స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడం, వర్తక సరఫరా మార్గాలను. సాగర మార్గాలను సురక్షితం చేయడం ప్రధానం' అని ఆయన పేర్కొన్నారు. భారత్ అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నదని, విస్తరణవాదం కోసం కాదని కూడా మోడీ స్పష్టం చేశారు. గడచిన పది సంవత్సరాల్లో నౌకాదళంలోకి 33 నౌకలు, ఏడు జలాంతర్గాములను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలియజేశారు. భారత రక్షణ ఉత్పత్తి విలువ లక్షా 25 వేల కోట్ల రూపాయలు దాటినట్లు, రక్షణ పరికరాలను వంద పైచిలుకు దేశాలకు ఎగుమతి చేసినట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. బుధవారం ఉదయం ప్రధాని మోడీ సమక్షంలో భారత నౌకాదళ యుద్ధ నౌకలు ఐఎన్‌ఎస్ సూరత్, ఐఎన్‌ఎస్ నీలగిరి, ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్‌లను ముంబయి నేవల్ డాక్‌యార్డ్ వద్ద జలప్రవేశం చేయించారు. ప్రాజెక్ట్ 17ఎ స్టెల్త్ ఫ్రిగేట్ తరగతిలో లీడ్ నౌక అయిన ఐఎన్‌ఎస్ నీలగిరి శివాలిక తరగతి ఫ్రిగేట్ల కన్నా గణనీయంగా ఆధునికమైంది. ప్రాజెక్ట్ 15బి స్టెల్త్ డిస్ట్రాయర్ తరగతిలో నాలుగవ, ఆఖరి నౌక అయిన ఐఎన్‌ఎస్ సూరత్ కోల్‌కతా తరగతి డిస్ట్రాయర్లకు అనుబంధ నౌక. ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్ స్కార్పీన్ తరగతి ప్రాజెక్ట్ 75 కింద ఆరవ, ఆఖరి జలాంతర్గామి.


## బీఆర్ఎస్ పార్టీ బీఆరెస్సెస్

- ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లడానికి బీఆర్ఎస్ యత్నం
- కాంగ్రెస్‌పై బీజేపీ చేసే ఆరోపణలే ఆ పార్టీ తెలంగాణలో చేస్తోంది
- ఆరెస్సెస్‌తో కాంగ్రెస్‌ది సిద్ధాంతపరమైన వైరుధ్యం
- సంఘ్‌కు, స్వాతంత్ర్య పోరాటానికి అసలు సంబంధమే లేదు
- స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరించిన భాగవత్‌పై చర్యలుండాలి
- మోదీ.. భాగవత్ వైపా? స్వాతంత్ర్య సమరయోధుల వైపా?
- కాంగ్రెస్ కొత్త కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కానుంది
- బీఆర్ఎస్ నుంచి మేం నేర్చుకోవాల్సింది ఏమీ లేదు: రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, దామోదర



బీఆర్ఎస్ పార్టీ 'బీఆరెస్సెస'గా మారిందని, ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెసకు వ్యతిరేకంగా బీజేపీ ఏ ఆరోపణలు చేస్తోందో.. తెలంగాణలో బీఆర్ఎస్ కూడా అవే ఆరోపణలు చేస్తోందన్నారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆరెస్సెస్‌తో కాంగ్రెసది సిద్ధాంతపరమైన వైరుధ్యమని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆరెస్సెస్ ఏనాడూ, ఎలాంటి పోరాటం చేయలేదని, ఆ సంస్థలోని వ్యక్తులు ఎలాంటి త్యాగాలు చేయలేదని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రశంసించేందుకు, ప్రజలకు చెప్పేందుకు ఆరెస్సెస్ సిద్ధంగా లేదని, స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరించడమే వాళ్ల వాస్తవ సిద్ధాంతమని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలు కూడా అందుకు నిదర్శనమని, స్వాతంత్ర్య పోరాటంతో వాళ్లకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మోహన్ భాగవత్ ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపనతోనే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ఎవరైనా వక్రీకరిస్తే వారిపై చట్టపరమైన విచారణ చేయాలని, ఆ క్రమంలోనే మోహన్ భగవత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీని

## కేజ్రీవాల్‌పై దాడికి 'ఖలిస్థాన్' కుట్ర



న్యూఢిల్లీ, జనవరి 15: దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే నెల 5న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై దాడికి ఖలిస్థాన్ అనుకూల సంస్థ కుట్ర పన్నుతున్నట్టు నిఘా వర్గాల నివేదికలు చెబుతున్నాయి. దీనిపై బుధవారం కేజ్రీవాల్ స్పందించారు. దేవుడే తనను కాపాడతాడని, జీవనరేఖ ఉన్నంత కాలం తాను జీవిస్తానని పేర్కొన్నారు. న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేయనున్న కేజ్రీవాల్ బుధవారం తన నామినేషన్‌ను సమర్పించారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ముందు ఆయన కన్నాట్‌ప్లేసలోని ప్రాచీన హనుమాన్ మందిరంలో పూజలు చేశారు. కేజ్రీవాల్ ప్రాణానికి ముప్పున్నట్టు ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఆయన భద్రతా ఏర్పాట్లను సమీక్షించనున్నట్టు ఢిల్లీ పోలీస్ వర్గాలు తెలిపాయి. కేజ్రీవాల్‌కు జడ్ ప్లస్ భద్రత ఉంది. పైలట్, ఎస్కార్ట్ టీమ్, తనిఖీ యూనిట్లతో సహా మొత్తంగా 63 మంది ఆయనకు రక్షణగా ఉంటారు.



## భారత రాజ్యంతో పోరాడుతున్నాం

-రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు

-కాంగ్రెస్ వికృత రూపం ఇదే: బీజేపీ

న్యూఢిల్లీ, జనవరి 15: బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతోనూ తమ పార్టీ పోరాడుతున్నదని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. రాహుల్ గాంధీ చెప్పే మాటలు, చేసే చేష్టలన్నీ భారతదేశాన్ని ముక్కలు చేసి, సమాజాన్ని చీల్చే దిశలోనే ఉంటాయని బీజేపీ మండిపడింది.

## అగ్రశేణి నౌకాదళంగా భారత్

- నౌకాదళానికి ఇది చిరస్మరణీయమైన రోజు
- 3 శక్తిమంతమైన అస్త్రాలు ఒకేసారి చేరాయి
- విశ్వ భాగస్వామిగా మన నౌకాదళం ఎదగాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటన
- 2 యుద్ధనౌకలు, సబ్‌మెరైన్ జాతికి అంకితం
- నవీ ముంబైలో ఇస్కాన్ ఆలయం ప్రారంభం



ముంబై, జనవరి 15: ఒకేసారి శక్తిమంతమైన అస్త్రాలు మూడు చేరడంతో భారత నౌకాదళం మరింత సమున్నతమైంది. ముంబై నావల్ డాక్ యార్డ్ నుంచి భారత నౌకాదళ చరిత్రలో తొలిసారి ఓ డిస్ట్రాయర్, ఓ ఫ్రిగేట్, మరో జలాంతర్గామి భారత అమ్ములపొదిలోకి చేరాయి. యుద్ధనౌకలైన ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం జాతికి అంకితం చేశారు. భారత సముద్ర వారసత్వం, నౌకాదళ చరిత్ర, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌కు ఇది చిరస్మరణీయమైన రోజు అని ఈ సందర్భంగా మోదీ అన్నారు.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి తెర

-కాల్పుల విరమణకు ఇరు వర్గాలు ఓకే




దోహా, జనవరి 15: గత 15 నెలలుగా ఇజ్రాయెల్-హమాస్ ఉగ్రవాదుల మధ్య జరుగుతున్న యుద్ధానికి తెరపడింది. ఇరు వర్గాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్టు బుధవారం మధ్యవర్తులు ప్రకటించారు. కొన్ని వారాల క్రితం నుంచి ఖతార్ రాజధానిలో ఎడతెరపి లేకుండా జరిగిన చర్చల అనంతరం ఈ కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా హమాస్ చేతిలో ఉన్న డజన్ల కొద్దీ బందీలను విడతల వారీగా విడుదల చేస్తారు.

అలాగే ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న వందలాది పాలస్తీనా ఖైదీలను ఆ దేశం విడుదల చేస్తుంది. అలాగే గాజా యుద్ధం కారణంగా దేశం విడిచిపోయిన వేలాది మంది తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. అలాగే యుద్ధం కారణంగా ధ్వంసమైన ప్రాంతాలకు మానవతా దృష్టితో సాయం అందజేస్తుంది. ఒప్పందం జరిగిన విషయాన్ని ముగ్గురు అమెరికా అధికారులు, ఒక హమాస్ ప్రతినిధి నిర్ధారించగా, పూర్తి వివరాలు రావాల్సి ఉందని ఇజ్రాయెల్ సీనియర్ అధికారి తెలిపారు.

### పోలాండ్ సరిహద్దుల్లో రష్యా దాడులు

ఇంధన రంగ సంస్థలే లక్ష్యంగా పోలాండ్ సరిహద్దు సమీపంలో ఉక్రెయిన్‌పై రష్యా వాయుసేన భీకర దాడులు చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాల మేరకు టీయూ-22, టీయూ-95 బాంబర్లు గత 24 గంటల్లో పోలాండ్ సరిహద్దు ప్రాంతంపై బాంబుల వర్షం కురిపించాయి. పలు క్షిపణులు పోలాండ్ సరిహద్దు ప్రాంతాల్లో పడటంతో అప్రమత్తమైన పోలాండ్‌లోని నాటో దళాలు బుధవారం ఎదురుదాడికి దిగాయి.

భూతల ఆధారిత వాయుసేన, రాడార్ వ్యవస్థలను పూర్తిగా అప్రమత్తం చేసినట్టు పోలాండ్ తెలిపింది. ఇంధన మౌలిక రంగాలు లక్ష్యంగా మరోసారి ఉక్రెయిన్‌పై రష్యా వాయుసేన భారీ దాడులకు దిగినట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎక్స్‌లో తెలిపారు. ఇంధన, గ్యాస్ సంస్థలు లక్ష్యంగా బాలిస్టిక్ క్షిపణులు సహా మొత్తం 40 మిస్సైల్స్‌ను తమపై రష్యా ప్రయోగించిందని, అందులో 30కు పైగా కూల్చివేసినట్టు తెలిపారు. రాత్రిపూట అదనంగా 70 రష్యా డ్రోన్లతో దాడి జరిగిందని చెప్పారు.

## 111 మంది రైతుల ఆమరణ దీక్ష


-దల్లేవాల్‌కు సంఘీభావం



చండీగఢ్, జనవరి 15: గత 51 రోజులుగా నిరవధిక నిరాహార దీక్షలో ఉన్న రైతు నేత జగ్జీత్ సింగ్ డల్లేవాల్‌కు సంఘీభావంగా, తమ డిమాండ్లను నెరవేర్చడంలో కేంద్రం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరికి నిరసనగా 111 మంది రైతులు బుధవారం ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు. పంజాబ్-హర్యానా సరిహద్దు ఖనౌరి వద్ద 70 ఏండ్ల డల్లేవాల్ చేస్తున్న దీక్షతో ఆయన ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని, ఆయన ఆరోగ్యం రోజురోజుకు దిగజారుతున్నదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నేతలు ఆరోపించారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు అంశాలపై తాము చేస్తున్న డిమాండ్లను ఆలకించడానికి కానీ, తమతో చర్చలు జరపడానికి కానీ కేంద్రం ఏమాత్రం ఆసక్తి చూపడం లేదని రైతు నేత అభిమన్యు కోహర్ విమర్శించారు.

## సాయుధ ఘర్షణలే తక్షణ ముప్పు

- వచ్చే పదేండ్లలో తగ్గనున్న పశ్చిమ దేశాల ప్రాబల్యం
- ప్రత్యామ్నాయ పవర్ సెంటర్లుగా చైనా, భారత్, గల్ఫ్ దేశాలు
- ప్రపంచ ఆర్థిక వేదిక తాజా నివేదికలో వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి 15: దేశాల మధ్య సాయుధ ఘర్షణలే ప్రపంచానికి తక్షణ ముప్పుగా పరిణమించినట్టు ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) పేర్కొంది. 2025 ఏడాదికి సంబంధించి ప్రపంచం ఎదుర్కోనున్న ముప్పులపై బుధవారం ఓ నివేదికను విడుదల చేసింది. ఈ ఏడాదిలో భూగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచవ్యాప్తంగా చీలికలు పెరిగే ప్రమాదం ఉందని తెలిపింది. తప్పుడు సమాచారం వల్ల స్వల్పకాలిక ముప్పులు ఏర్పడుతాయని, రానున్న 10 సంవత్సరాల కాలంలో తీవ్రమైన ఉష్ణోగ్రతలు, జీవవైవిధ్య నష్టం, పర్యావరణ వ్యవస్థ పతనం వంటి పర్యావరణ ముప్పులు అధిక ప్రభావం చూపుతాయని నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా వ్యాపార, ప్రభుత్వ, మేధావి, పౌర సమాజానికి చెందిన 800 మందికిపైగా ప్రపంచ నాయకుల నుంచి అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను డబ్ల్యూఈఎఫ్ రూపొందించింది.

## 40 మందితో బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితా




న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ ఎన్నికల ప్రచార బరిలోకి హేమాహేమీలను దింపుతోంది. పార్టీ స్టార్ క్యాంపెయినర్లుగా 40 మందితో కూడిన జాబితాను బుధవారంనాడు విడుదల చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్‌షా తదితరులు ఈజాబితాలో ఉన్నారు. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, శివరాజ్ సింగ్ చౌహాన్, నితిన్ గడ్కరి,

# బీఆర్ఎస్ పార్టీ బీఆరెస్సెస్

తను డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రధాని మోదీ భాగవత్‌తో ఉన్నారా లేక దేశ స్వాతంత్ర్య సమరయోధుల వెంట ఉండి భాగవత్‌పై చర్యలు తీసుకుంటారా.. అనేది స్పష్టం చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కాంగ్రెస‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ భాగవత్ వ్యాఖ్యలను తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ వాళ్లు తప్పుడు ఆరోపణలు చేయడంలో ఉద్ధండులని, అందుకే ఆ పార్టీని తాము భారతీయ ఝూటా పార్టీ అంటున్నామని రేవంత్ ఎద్దేవా చేశారు.

**140 ఏళ్ల తర్వాత సొంత కార్యాలయం.. నిస్వార్థ సేవకు నిదర్శనం**

భారత్‌ను బలమైన, శక్తివంతమైన దేశంగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం వేదికగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కాబోతుందన్నారు. దేశంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీలు, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం 140 ఏళ్లుగా కృషి చేస్తోన్న కాంగ్రెస్.. ఇన్నేళ్లకు సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. 40 ఏళ్ల కింద ఆవిర్భవించిన బీజేపీ, 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితిగతులను పరిశీలించినా ఇది అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం దేశ ప్రజలకు పండుగ రోజని రేవంత్ అభిప్రాయపడ్డారు. కొత్త భవనంలోకి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం మారడాన్ని చరిత్రాత్మక ఘట్టంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివర్ణించారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన కూడా పాల్గొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం, రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమన్నారు.

కాగా, పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేషగౌడ్, ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, పార్టీ నేతలు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ ఆఫీసులపై దాడులు**

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ వాళు పోలీసులతో కలిసి కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారని రేవంత్ అన్నారు. తాము ఆలా చేయడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది ఏమీ లేదన్నారు. ఎక్కడైనా, ఎవరిపైన అయినా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులు జోక్యం చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో చట్టం ప్రకారం పాలనను కొనసాగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దుకొంటున్నామని చెప్పారు.

**నేడు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ భేటీ**

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి గురువారం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌తోపాటు ఇతర మంత్రులతో భేటీ అయ్యే అవకాశం ఉంది.

# అగ్రశేణి నౌకాదళంగా భారత్

మూడు శక్తిమంతమైన అస్త్రాలు ఒకేసారి నౌకాదళంలో చేరడం చరిత్రలో ఇదే మొదటిసారని చెప్పారు. ఇవి స్వదేశంలో తయారు కావడం అత్యంత గర్వకారణమని కొనియాడారు. వీటి రాకతో ప్రపంచంలోనే ఓ అగ్రశ్రేణి నౌకాదళంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. అంతర్జాతీయ జలాల్లో రక్షణాత్మక చర్యలు చేపట్టడంలో భారత పాత్ర గణనీయంగా పెరిగిందని, మొత్తం హిందూ మహా సముద్ర ప్రాంతంలో తొలిగా స్పందించేది భారత్ అని, ఈ ప్రాంతంలో మన సైనికులు వందలాది మంది ప్రాణాలను కాపాడారని మోదీ తెలిపారు. కీలకమైన మారిటైమ్ శక్తిగా ఎదుగుతున్న భారత్.. జల సరిహద్దులు, స్వేచ్ఛాయుత సముద్రయానం, వ్యాపార మార్గాలను కాపాడటంలో ముఖ్యమైన పోషించాలని చెప్పారు.

**భారత్‌ది అభివృద్ధి వాదం..**

భారత్‌ది విస్తరణ వాదం కాదని, అభివృద్ధి స్ఫూర్తితోనే మనదేశం పనిచేస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, సహకారం, అభివృద్ధికి భారత్ ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో ప్రపంచంలో కీలకమైన శక్తిగా ఎదిగేందుకు విశాల దృక్పథంతో చేపడుతున్న చర్యలను కూడా మోదీ వివరించారు. సముద్రగర్భంలోని అత్యంత లోతులను శోధించే శక్తిని భారత్ పెంచుకుంటోందని, 6 వేల మీటర్ల లోతుల్లో కూడా అన్వేషణ కొనసాగించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించామని వెల్లడించారు. నౌకాదళంలో 'మేడిన్ ఇండియా' శక్తిసామర్థ్యాలు శరవేగంగా పెరగడాన్ని గర్వకారణమన్న మోదీ.. దీనికి 2014 నుంచి రెండింతలైన నౌకాదళ శక్తి నిదర్శనమని చెప్పారు. ఇప్పటి వరకు 33 నౌకలు, ఏడు జలాంతర్గాములను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. సముద్ర వ్యవహారాల్లో కూడా గ్లోబల్ లీడర్‌గా ఎదిగే బాటలో భారత్ ఉందని అన్నారు.

**ఇస్కాన్ ఆలయాన్ని ప్రారంభించిన మోదీ**

ముంబై పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. నవీ ముంబైలోని ఖర్ఘార్‌లో నిర్మించిన ఇస్కాన్ ఆలయాన్ని బుధవారం ప్రారంభించారు. సేవా స్ఫూర్తిలోనే భారత ఆధ్యాత్మిక మూలాలు ఉన్నాయని ఈ సందర్భంగా మోదీ ఉద్ఘాటించారు. ప్రజా శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం దశాబ్దకాలానికి పైగా నిస్వార్థంగా పనిచేస్తోందని చెప్పారు. సేవా స్ఫూర్తి నిజమైన సామాజిక న్యాయానికి, లౌకికవాదానికి ఆలంబనగా నిలుస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. యువకుల్లో ఇస్కాన్ సేవాస్ఫూర్తిని నింపుతోందని కొనియాడారు.

# సాయుధ ఘర్షణలే తక్షణ ముప్పు

**ప్రత్యామ్నాయ అధికార కేంద్రాలు..**

రానున్న పదేళ్ల కాలంలో ప్రపంచ రాజకీయ పరిస్థితిని అంచనా వేస్తూ బహుళ ధ్రువ లేదా చీలికలతో కూడిన ప్రపంచం ఏర్పడవచ్చని ప్రపంచ నాయకులు అంచనా వేస్తున్నారని నివేదిక వెల్లడించింది. పశ్చిమ దేశాల నాయకత్వం బలహీన పడడం కొనసాగి చైనా, భారత్, గల్ఫ్ దేశాల రూపంలో ప్రత్యామ్నాయ అధికార కేంద్రాలు బలోపేతం అయ్యే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారని తెలిపింది. అయితే ప్రపంచంపై పశ్చిమ దేశాల ప్రాబల్యం తగ్గుతుండడం కొనసాగినప్పటికీ అవి అధికార కేంద్రంలో ముఖ్యమైన పాత్రను పూర్తిగా కోల్పోబోవని నివేదిక పేర్కొంది.

**దూరదృష్టితో ఎదుర్కోవాలి..**

ప్రపంచం ఎదుర్కోనున్న తక్షణ, స్వల్పకాలిక, దీర్ఘకాలిక ముప్పులను వెల్లడించిన ఈడబ్ల్యూఫ్.. రానున్న సవాళ్లను దూరదృష్టితో ప్రపంచ నాయకులు ఎదుర్కోవాలని సూచించింది. భౌగోళిక రాజకీయ, పర్యావరణ, సామాజిక, సాంకేతిక సవాళ్ల కారణంగా ప్రపంచంలో చీలికలు పెరిగిపోతాయని నివేదిక పేర్కొంది. ఇవి సుస్థిరతకు, అభివృద్ధికి అవరోధంగా మారతాయని ఈడబ్ల్యూఎఫ్ హెచ్చరించింది. ఆర్థికపరమైన ముప్పులు ఈ ఏడాది తక్షణం ప్రభావం చూపనప్పటికీ సామాజిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు పరస్పరం ఒకదానికొకటి సంబంధించినవి కాబట్టి అవి ఆందోళన కలిగించే అంశాలేనని నివేదిక పేర్కొంది. 2025లో ప్రభుత్వ ఆధారిత సాయుధ ఘర్షణలు అత్యంత ముఖ్యమైన ప్రపంచ ముప్పుగా పలువురు ఆందోళన వ్యక్తం చేసినట్టు నివేదిక తెలిపింది.


# తిరుమలలో భక్తుల రద్దీ

**-వైకుంఠ ద్వార దర్శనం**

తిరుపతి: సంక్రాంతి పండుగ నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారా దర్శనం కొనసాగుతోంది. భక్తులు క్యూ లైన్లలో నిలుచుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా ఈ నెల 19వ తేది వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. మరోవైపు తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శన టోకేన్ల జారీ కొనసాగుతోంది. 18వ తేదీకి సంబంధించిన దర్శన టోకెన్లను గురువారం భక్తులకు టీటీడీ అధికారులు జారీ చేస్తున్నారు. కాగా ఆరు రోజుల్లో నాలుగు లక్షల 8 వేల మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

**తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు..**

కాగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం వేకువజాము నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు ప్రారంభమయ్యాయి. గురువారం అర్ధరాత్రి 12.05 గంటలకు ఆలయాన్ని తెరిచిన అర్చకులు ధనుర్మాస కైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శుక్రవారం వేకువజాము 3.50 గంటల నుంచి ఉదయం 8.15 గంటల వరకు వీఐపీలకు




వైకుంఠ ద్వార దర్శనాలు చేయించారు. ఆ తర్వాత సర్వదర్శనం భక్తులను అనుమతించారు. స్లాట్లవారీగా అర్ధరాత్రి వరకు వైకుంఠద్వార దర్శనాలను కల్పించారు. ఇక, వైకుంఠ ఏకాదశి అయినప్పటికీ తిరుమలలో మోస్తరుగానే భక్తుల రద్దీ కొనసాగింది. ఏకాదశి సందర్భంగా ఉదయం స్వర్ణరథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి స్వర్ణరథంలో కొలువుదీరి మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇక, శ్రీవారి ఆలయం ముందు ఎక్కడికక్కడ గేట్లు వేయడంతో చిన్నపిల్లలు, వృద్ధులు ముందుకు వెళ్లేందుకు ఇబ్బంది పడ్డారు. శనివారం ద్వాదశి సందర్భంగా పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించనున్నారు.

# మోహన్ భాగవత్.. దేశంలో తిరగలేరు జాగ్రత్త!

- 'నిజమైన స్వాతంత్ర్యం' వ్యాఖ్యలపై సంఘ్ చీఫ్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే హెచ్చరిక
- 1947లో స్వాతంత్ర్యం వచ్చిందనేది మీరు గుర్తించకపోవడం సిగ్గుచేటు
- అంబేడ్కర్ అన్నట్టుగా చరిత్రను విస్మరించేవాళ్లు చరిత్ర సృష్టించలేరు
- ఎందరో ప్రాణాలర్పించారు.. అందుకే మేం 1947ను గుర్తుపెట్టుకుంటాం: ఖర్గే
- కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభం.. ఇందిరాభవన్‌గా పేరు



న్యూఢిల్లీ, జనవరి 15: ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గుమంది. మన దేశానికి 'నిజమైన స్వాతంత్ర్యం' ఆయోధ్యలో రామ మందిరం ప్రారంభమైన రోజే వచ్చిందని భాగవత్ పేర్కొన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే భాగవత్ 'అసలైన స్వాతంత్ర్యం' వ్యాఖ్యలను ఖర్గే తీవ్రంగా ఖండించారు. భాగవత్ ఇలాంటి వ్యాఖ్యలను కొనసాగిస్తే గనక ఆయనకు దేశంలో తిరగడం కష్టమవుతుందని హెచ్చరించారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా దాన్ని గుర్తించకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'చరిత్రను మరిచిపోయేవాళ్లు చరిత్ర సృష్టించలేరు' అన్న అంబేడ్కర్ వ్యాఖ్యలను ఖర్గే ప్రత్యేకంగా గుర్తుచేశారు. బుధవారం ఢిల్లీలోని 9-ఏ కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన, పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ వాళ్ల పాత్రేలేదని, ఎవ్వరూ జైళ్లకు వెళ్లలేదని, అసలు స్వాతంత్ర్య పోరాటంతో వారికి సంబంధమే లేదని.. ఈ విషయాలు అందరికీ తెలుసునని.. అందుకే మన దేశానికి 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిందనే విషయం వారికి గుర్తులేక.. ఇప్పుడు రామ మందిరం ప్రారంభమైన రోజును స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలని చెబుతున్నారని మండిపడ్డారు. "రామ మందిరం ప్రారంభోత్సవం రోజు స్వాతంత్ర్యం వచ్చిందని భాగవత్ చెబుతున్నారు. ప్రధాని మోదీనేమో తాను అధికారంలోకి వచ్చిన 2014లోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని నమ్ముతారు. కానీ దేశం స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు పోరాటం చేశారు. తమ ప్రాణాలను అర్పించారు కాబట్టి మేం మాత్రం 1947 స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తుపెట్టుకుంటాం" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని, దీన్ని మరిచిపోయినవాళ్లు చరిత్ర సృష్టించలేరని సంఘ్‌ను ఉద్దేశించి మండిపడ్డారు. కాగా, పార్టీ నూతన కేంద్ర కార్యాలయానికి 'ఇందిరా భవన్' అని పేరు పెట్టారు.

**'ఎల్ అండ్ టీ-90 గంటల పని'పై అసంతృప్తి**

వారంలో 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణియన్ చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే విభేదించారు. రోజుకు 8గంటలు పనిచేశాక అలసిపోతారు కాబట్టే రోజుకు అంతకుమించి పని గంటలు ఉండొద్దంటూ నెహ్రూ, అంబేడ్కర్ సూచించారని గుర్తు చేశారు. ఇప్పుడేమో ఎల్ అండ్ టీ వాళ్లు 12 గంటలు, 14 గంటలు అంటున్నారని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ఆఫీసు వాస్తు మార్చిన సంఘ్**

కాంగ్రెస్ పార్టీ కొత్త ఆఫీసు వాస్తును సంఘ్ ప్రభావితం చేసిందా? అంటే అవుననే అనిపిస్తోంది. పార్టీ కార్యాలయ ప్రధాన ముఖ ద్వారం వాస్తవానికి దీన్‌దయాళ్ మార్గ్ వైపు ఉండాల్సింది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త పేరుతో కార్యాలయ చిరునామా ఉండేందుకు వీల్లేకుండా కాంగ్రెస్ జాగ్రత్తపడింది. ఆ మేరకు దీన్‌దయాళ్ రోడ్డుకు వెనుకవైపు రోడ్డు అయిన కోట్లా మార్గ్‌వైపు కార్యాలయ ప్రధాన ద్వారాన్ని తెరిచింది.

**ఏఐసీసీ కార్యాలయంలో పీవీకి చోటు**

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు గుర్తింపునిచ్చింది. బుధవారం ప్రారంభమైన ఏఐసీసీ నూతన ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో పీవీ చిత్రపటాలను మూడింటిని ఏర్పాటు చేశారు. వీటిలో ఒకటి.. పీవీ కుర్చీలో కూర్చున్న ఫొటో ఒకటి కాగా, మరొకటి ప్రధాని హోదాలో దక్షిణ కొరియా అధ్యక్షుడు కిమ్ యంగ్ సామ్‌ను స్వాగతిస్తున్న ఫొటో. మూడోది.. కేంద్ర రక్షణశాఖ మంత్రిగా ఒకప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీతో కలిసి ఉన్న ఫొటో. పీవీ నర్సింహారావు 1991-1996 మధ్య దేశ ప్రధానిగా పనిచేయడంతోపాటు 1992-1994 మధ్య ఏఐసీసీ అధ్యక్షుడిగానూ వ్యవహరించినప్పటికీ ఇప్పటివరకు ఉన్న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయలేదు. ఆయన మృతి చెందిన 20 ఏళ్ల తరువాత తాజాగా ఏఐసీసీ కార్యాలయంలో ఆయనకు చోటు దక్కింది.

# 40 మందితో బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితా

మనోహర్‌లాల్ ఖట్టార్, ధర్మేంద్ర ప్రధాన్, సర్దార్ హర్దీప్ సింగ్ పురి, గిరిరాజ్ సింగ్, బీజేపీ రాష్ట్ర పాలిత ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, దేవేంద్ర ఫడ్నవిస్, హిమంత బిశ్వ శర్మ, మోహన్ యాదవ్, పుష్కర్ సింగ్ ధామి, భజన్‌లాల్ శర్మ, నయబ్ సింగ్ సైని ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. ఇతర ప్రచారకర్తల్లో వీరేంద్ర సచ్‌దేవ, బైజయంత్ జే పాండ, అతుల్ గార్గ్, డాక్టర్ అల్కా గుర్జార్, హర్ష్ మల్హోత్రా, కేశవ్ ప్రసాద్ మౌర్య, ప్రేమ్ చంద్ బైర్వా, సమ్రాట్ చౌదరి, డాక్టర్ హర్షవర్ధన్, హన్స్ రాజ్ హన్స్, మనోజ్ తివారి, రామ్‌వీర్ సింగ్ బిధూడీ, యోగేంద్ర చాందోలియా, కమల్‌జీత్ షెరావత్, ప్రవీణ్ ఖండేల్వాల్, బన్సూరి స్వరాజ్, స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, హేమమాలిని, రవి కిషన్, దినేష్ లాల్ యాదవ్, సర్దార్ రాజా ఇక్బాల్ సింగ్ ఉన్నారు.

**త్రిముఖ పోటీ**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఆప్, బీజేపీ, కాంగ్రెస్ ప్రచార హోరు పెరుగుతోంది. ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. ఆయనపై బీజేపీ అభ్యర్థిగా పర్వేష్ వర్మ, కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ పోటీ పడుతున్నారు. 'ఆప్' ముందుగానే 70 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా, బీజేపీ 59 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనుండగా, ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుంది. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

# భారత రాజ్యంతో పోరాడుతున్నాం

బుధవారం నాడిక్కడ కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయ భవనం ప్రారంభోత్సవంలో రాహుల్ ప్రసంగిస్తూ అయోధ్య రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట తర్వాతే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందంటూ ఆర్ఎస్ఎస్ అగ్రనేత మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తాయని, ఇది భారతీయులని అవమానించడమేనని అన్నారు.

తాము నిజాయితీగా పోరాడుతున్నామని భావించవద్దని, ఇందులో నిజాయితీ లేనేలేదని రాహుల్ అన్నారు. తామంతా రాజకీయ సంస్థలైన బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతున్నామని, మన దేశంలోని ప్రతి వ్యవస్థను ఆ రెండూ కబ్జా చేశాయని ఆయన ఆరోపించారు. తామంతా ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతోనూ పోరాడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ వికృత రూపాన్ని ఆ పార్టీ నాయకుడే బయటపెట్టారన్నారు. రాహుల్ గాంధీకి ఆయన సన్నిహితులకూ అర్బన్ నక్సల్స్‌తో, దేశాన్ని అవమానించి, కించపరిచి, అప్రతిష్ట పాల్జేయాలని భావించే వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్న విషయం రహస్యమేమీ కాదని నడ్డా ఆరోపించారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ భారత రాజ్యంతోనూ పోరాడుతున్నామని చెబుతున్న రాహుల్.. చేతిలో రాజ్యాంగం ప్రతిని ఎందుకు ఉంచుకుంటున్నారని ప్రశ్నించారు.

# కన్నుల పండువగా ప్రభల ఉత్సవం

**-జనసంద్రంగా జగ్గన్నతోట**

కనుమ సందర్భంగా బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సుమారు 170గ్రామాల్లో ప్రభల తీర్థాలను కన్నుల పండువగా నిర్వహించారు. అంబాజీపేట మండలం మొసలపల్లిలోని జగ్గన్నతోట ప్రభల తీర్థం చూసేందుకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. 11 గ్రామాల నుంచి ఏకాదశ రుద్రులు జగ్గన్నతోటలో కొలువుతీరాయి. ఏకాదశ రుద్రులను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం నుంచి వచ్చే చెన్నమల్లేశ్వరస్వామి, వీరేశ్వరస్వామి ప్రభలు పచ్చని చేలను తొక్కుకుంటూ పంట కాలువను దాటిస్తున్న తీరు చూపరులను పారవశ్యానికి గురిచేసింది. మిగిలిన ప్రభలను ఆయా గ్రామాల్లో ఊరేగింపుగా తీర్థానికి తీసుకువచ్చారు. శిలాతోరణాలు, వరికంకులు, గుమ్మడికాయ, పలురకాల పూలమాలలతో ప్రభలను అలంకరించారు. మండంలోని వాకలగరువులో 42అడుగులకు పైగా ఉన్న తొండవరం, వాకలగరువు ప్రభలు తీర్థంలో కొలువుదీరాయి.

# నేడు ఈడీ విచారణకు కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల విచారణకు హాజరుకానున్నారు. ఈనెల 7న మరోసారి నోటీసులు ఇచ్చిన ఈడీ అధికారులు..16న తమ విచారణకు హాజరుకావాలని కోరారు. దీంతో గురువారం ఉదయం 10 గంటలకు నందినగర్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి, 10.30 గంటలకు ఎల్బీ స్టేడియం ఎదురుగా ఉన్న ఈడీ కార్యాలయానికి కేటీఆర్ చేరుకుంటారు.

## సంక్రాంతి సందడి గంగిరెద్దుల తో అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు చిత్తారి సోమన్న**



మహబూబాద్ రూరల్ చిన్నగూడూరు మండలం తెలంగాణ సేన జనవరి 14

మంగళవారం రోజున చిన్నగుడురు మండల కేంద్రంలో సాధారణంగా అందరికీ సంక్రాంతి అంటే ముందుగా వచ్చేది గంగిరెద్దుల సందడే ముఖ్యం గ్రామంలో కూడా వారం రోజుల ముందే నుండే గంగిరెద్దుల సందడి ఉంటుంది ఊరుర వాడ వాడ బాస్వానలతో న్యృత్యాలతో ఇంటి ముందట కనువిందు చేస్తాయి ఈ ఆనందాన్ని తిలకించి వారు పెట్టే పిడికడు గింజలతోటి వారు కడుపు నింపుకుంటారు విరి కలలను చూసి యాదవ్ లు గ్రోరను ఇస్తారు మారుతున్న కాలంలో టివిలో సినిమా ప్రభావం తో ఇలాంటి గంగిరెద్దుల కళారూపాలు కాలగర్భంలో ప్రస్తుతం కలిసిపోతున్నాయని ఆదరణ లేకనే వారసత్వ జీవన కొనసాగింపు కష్టంగా మారుతుంది వీరులో బాల్య వివాహాల కూడా ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయి వీరిని ప్రభుత్వం గుర్తించి వారిని ఆర్థికంగా వారు వృత్తిని పెంపొంచే విధంగా వారిలో చైతన్య వచ్చే విధంగా ప్రభుత్వాలు గుర్తించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమం నాయకులు చిత్తారి సోమన్న మాట్లాడం జరిగింది

## మానవత్వం చాటుకున్న నాగు ముదిరాజ్



సిద్ధిపేట జిల్లా గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్ తమిళనాడు వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తమిళనాడు కు చెందిన బీజేపీ క్రియాశీల కార్యకర్త బోరు బండి పై పనిచేస్తూ ఉన్న క్రమంలో బోర్ బండి నుండి గజ్వేల్ బైపాస్ వద్ద రోడ్డుపై వదిలిపెట్టారని తను తమిళనాడు వెళ్లడానికి దారి ఖర్చులకోసం గజ్వేల్ బిజెపి కార్యాలయానికి రావడం జరిగిందని వారికి దారి ఖర్చుల నిమిత్తం బిజెపి నాయకులు మనోహర్ యాదవ్, నాయిని సందీప్, బారు అరవింద్, సురేష్, బండారు మహేష్ అందరం కలిసి తమిళనాడు వ్యక్తి దారి ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు

## ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు

**-క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన యువనేత శ్రీ ధనసరి సూర్య**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్

మంగపేట మండలం మల్లూరు గ్రామం లో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని సూర్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ తుది అంకనికి చేరగా ఫైనల్ మ్యాచ్ లో విజేత గా నిలిచినా కమలాపురం జట్టు కు ప్రధమ బహుమతి, మేనేజ్మెంట్ టీమ్ మల్లూరు జట్టు కు ద్వితీయ బహుమతులు అందించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవ శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు ధనసరి సూర్య ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాద్ టౌన్ తెలంగాణ సేన జనవరి 15

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కే. వీర బ్రహ్మాచారి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు, అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు



భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డి ఎ వో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, డి హెచ్ ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలి...

**- ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి...**
**-గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ ముఖ్యమంత్రికి లేఖలు**
**-పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం**
**- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ఢిల్లీ, తెలంగాణ సేన న్యూస్ :

తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-%××% (కేడబ్ల్యూడీటీ-%××%) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌనిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేడబ్ల్యూడీటీ-%××% తదుపరి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు.




ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

## ఘనంగా 23వ భీమాదేవార జెండా ఆవిష్కరణ



కొమురం భీం, తెలంగాణ సేన న్యూస్:

కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని కుశ్నపెల్లి గ్రామంలో 23వ భీమన్న దేవార జెండా ఆవిష్కరణ వారోత్సవాలలో భాగంగా కొలవార్ సాంప్రదాయాలతో భీమన్న దేవుని గుడికి వెళ్లి మొక్కలు తీర్చుకొని అనంతరం కోడిపే శంకర్ గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం గ్రామ పెద్దలు కొడిపే వెంకటేష్, అన్నం మధునయ్య గార్లు మాట్లాడుతూ మన కొలవార్ సంప్రదాయాలు పాటించి ఘనంగా భీమాదేవార జెండా పండుగ ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్దల సంతోష్, కోడిపే లక్ష్మి నారాయణ, మడెవసంత్, పెద్దల శంకర్, నాయిని ధర్మయ్య, బుర్స మహేష్, మడె మధుకర్, ఆదివాసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్రం బక్కయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు మేడి సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, బెజ్జూర్ మండల ఉపాధ్యక్షులు మానేపెల్లి మల్లేష్, బెజ్జూర్ గ్రామ గౌరవ అధ్యక్షులు మేకల శ్రీను, చింతపూడి గణపతి, గొర్రెపెల్లి సాంబయ్య, మెట్టుపెల్లి అర్జున్, గ్రామ పెద్దలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ముగిసిన ఎంఎస్ఎస్ఓ క్రికెట్ టోర్నీ



మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా గజ్వేల్ లో మైనంపల్లి సేవాసమితి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బురుజు కింది ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నీ గత మూడు రోజులుగా అట్టహాసంగా నిర్వహించి బుధవారం క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకలు వైభవంగా నిర్వహించారు, విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం బురుజుకింది ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు హనుమంతరావు జన్మదినం సందర్భంగా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహన్న గారి రాజు,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఇక్బాల్, కాంగ్రెస్ యువ నాయకులు గాడిపల్లి అనూప్, బంగారు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పంజాల రవి గౌడ్, ,సమీర్, లతీఫ్ , హరి చంద్ర ప్రసాద్,షేర్ల భాస్కర్,ఎమ్మెస్ యాదవ్, ఖాజా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న నాగు ముదిరాజ్



సిద్ధిపేట జిల్లా గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్ తమిళనాడు వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తమిళనాడు కు చెందిన బీజేపీ క్రియాశీల కార్యకర్త బోరు బండి పై పనిచేస్తూ ఉన్న క్రమంలో బోర్ బండి నుండి గజ్వేల్ బైపాస్ వద్ద రోడ్డుపై వదిలిపెట్టారని తను తమిళనాడు వెళ్లడానికి దారి ఖర్చులకోసం గజ్వేల్ బిజెపి కార్యాలయానికి రావడం జరిగిందని వారికి దారి ఖర్చుల నిమిత్తం బిజెపి నాయకులు మనోహర్ యాదవ్, నాయిని సందీప్, బారు అరవింద్, సురేష్, బండారు మహేష్ అందరం కలిసి తమిళనాడు వ్యక్తి దారి ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు

## క్రీడలు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయి



మహుబూబాబాద్ రూరల్ చిన్నగూడూరు మండలం తెలంగాణ సేన జనవరి 15

చిన్నగూడూరు మండల కేంద్రంలో గంగా భవాని ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో వాలిబాల్ కబడ్డీ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిటి నాగేష్ గారు మాట్లాడుతూ క్రీడలు ఆడడం మూలంగా శారీకంగా దృఢంగా ఉండడానికి తోడ్పడుతాయి క్రీడలు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని మాట్లాడారు కార్యక్రమాల్లో తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు చిత్తారి సోమన్న ట్రాక్టర్ యూనియన్ నాయకులు శ్రీ కాంత్ విరన్న అనిల్ గ్రామస్తులు సత్యనారాయణ నరేందర్ విజయ్ లోకేష్ సందీప్ ముస్తాపా సురేష్ సోభన్ ఉదయ్ సినియార్ రిపోర్టర్ గాడిపెల్లి శ్రీనివాస్ క్రిడ కారులు పాల్గోన్నారు

## రక్త దానం చేసిన ఆర్ఎంపీ కరుణాకర్



గజ్వేల్ కు చెందిన కేతోజి నవ్య డెలివరీ కోసం మెడిసిటి ఆసుపత్రిలో చేరగా ఆమెను పరీక్షించిన వైద్యురాలు రక్తం తక్కువ ఉన్నది మరియు మరియు బ్లడ్ గ్రూప్ అరుదైన %ూ% నెగిటివ్ అని చెప్పగా అత్యవసరంగా బ్లడ్ ఎక్కించవలసిందిగా ఉంటుంది తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఆర్.ఎం.పి హరికెల కరుణాకర్ స్పందించి వెంటనే మెడిసిటి ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు కు వెళ్లి 18 వ సారి రక్తదానం చేయడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న స్థానికులు కరుణాకర్ ను అభినందించారు,ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని ప్రతిఒక్కరూ రక్త దానం చేయాలని అన్నారు

## సితాఫలమండీ సెట్విన్ విస్తరణకు ఏర్పాట్లు

సికింద్రాబాద్, తెలంగాణ సేన:

సితాఫలమండీ లోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలు విస్తరించి, రాష్ట్రంలో మోడల్ గా తీర్చిదిద్దుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ సెట్విన్ కేంద్రం విస్తరణ లో భాగంగా అదనపు స్లాబ్ నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ బుధవారం ప్రారంభించారు. నిర్మాణంలో నాణ్యతను పాటించడంతో పాటు అన్ని ట్రేడ్ లకు అవసరమైన శిక్షణ కల్పించే లా ఏర్పాట్లు జరపాలని అధికారులను పద్మారావు గౌడ్ ఆదేశించారు. సుమారుగా పదేళ్ళ గా తాము సితాఫలమండీ లో నెలకొల్పిన సెట్విన్ కేంద్రం ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి వేల మంది యువత ప్రయోజనం పొందారని తెలిపారు. ఈ కేంద్రం కార్యకలాపాలు విస్తరించేలా ఏర్పాట్లు జరుపుతున్నామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతల కీలక సమావేశం



**న్యూఢిల్లీ, తెలంగాణ సేన న్యూస్ :**
సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు ,ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు.

**ఫిబ్రవరిలో రాహుల్‌గాంధీ సభ**

ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు" ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

# ఎఐసిసి నూతన భవనాన్ని ప్రారంభించిన ఖర్గే



కొత్త ఢిల్లీలోని కోట్లా రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆరు అంతస్థుల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీ నేడు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ప్రస్తుతం అక్బర్ రోడ్డు 24వ నంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదని గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగానే పార్టీలు సొంత భవనాలు నిర్మించుకున్నాయి. ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డులోనే కాంగ్రెస్ కార్యకలాపాలు నిర్వహించింది. 1978 నుంచి ఇది ఏఐసీసీ కేంద్ర కార్యాలయంగా ఉంది. కోట్లా మార్గ్కు ఏఐసీసీ కార్యాలయాన్ని తరలించినా.. అక్బర్ రోడ్డు నుంచి కూడా కార్యకలాపాలు ఉంటాయని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. 2008లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ లో కాంగ్రెస్ పార్టీకి కేంద్ర ప్రభుత్వం స్థలం కేటాయించింది. అనంతరం దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ నుంచి కోట్లా మార్గ్ వైపు ప్రవేశాన్ని మార్చుకున్నారు. 2009లో కేంద్ర కార్యాలయం నిర్మాణం మొదలు పెట్టారు. 15 ఏళ్ల పాటు ఇందిరాగాంధీ భవన్ నిర్మాణం సాగింది. దీనిని నేడు లాంచనంగా ప్రారంభించారు. ఈ నూతన భవనానికి ఇందిరా భవన్ గా నామకరణం చేశారు.


# కృష్ణా నదీ జలాల విషయంలో బలమైన వాదనలు వినిపించాలి

**- సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :**
కృష్ణా నదీ జలాల విషయంలో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా ట్రైబ్యునల్-%××% (కేడబ్ల్యూడీటీ-%××%) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణకు అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు జరిపేలా వాదనలు ఉండాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గారు ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాలి. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించింది. కేడబ్ల్యూడీటీ-%××% తదుపరి విధివిధానాల (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్)పై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వదు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బానకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలి. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలి. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలి. ఈ సమీక్షలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు(నీటి పారుదల) ఆదిత్యనాథ్ దాస్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం లో ప్రజ మన్నన్న లు పొందుతున్న, జాలె బ్రదర్స్




నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని చందంపేట మండలం చిత్రియాల గ్రామా శ్రీమంతులు జాలే బ్రదర్స్ నియోజకవర్గంలోనే పేద ప్రజలు.ఆపదలో ఉంటే మేము న్నాము అంటూ ఆర్థిక సాయం అందజేసే గొప్ప మనసున్న మా రాజు పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి హార్దిక సహాయం హాస్పిటల్ లో ఉన్నటువంటి వారికి హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఆదుకొనుట చదువు కునే విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేయుట వివిధ సామాజిక కార్యక్రమాల్లో ఆర్థిక సాయం అందజేస్తూ నియోజకవర్గంలోనే పేద ప్రజల మనసు గెలుచుకున్న గొప్ప నాయకులు జాలె బ్రదర్స్ అని వారి సేవలను వారి గొప్ప మనసును చాటుకున్నారు.నేడు.నేరెడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామంలో యాదవులు కడుతున్న లింగమంతులు మరియు పెద్దమ్మ తల్లి ఆలయాల గుడి గోపురాల ఖర్చు నిమిత్తం "3,60,000 రూపాయలు అందజేసిన జాలే బ్రదర్స్ నర్సింహా రెడ్డి, తిలక్ రెడ్డి గార్లు.." ఈ సందర్భంగా యాదవ సోదరులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించినందుకు ధన్యవాదాలు తెలిపి మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటాం అని అన్నారు.

# ముగ్గు ఏకాగ్రతనుపెంచే దివ్యమైన మెడిటేషన్




**ప్రజా వెలుగు దినపత్రిక ప్రతినిధి. డా. పిల్లుట్ల స్వామి జనవరి 15**
వాకిట్లో వేసే ముగ్గు అలంకరణకు ఆహ్వానం సంక్రాంతి పండుగ రోజు వేసేముగ్గులపండుగభారతీయ సంస్కృతి ప్రతీక ముగ్గు మహిళలసృజనాత్మకతకుప్రతీకపూజలు వ్రతాలు నోములకు పండుగలకు ముగ్గు వేస్తారు ఇంటి ముందు వేసే ముగ్గులక్ష్మీ దేవికి ఆహ్వానంప్రకృతి సహా జీవనానికిప్రతీకముగ్గులు పవిత్ర రేఖలుదుష్టశక్తులు దాటడానికిబయటపడతాయి అని పూర్వీకుల నమ్మకం ముగ్గు ఉన్న ఇల్లుసకల సౌభాగ్యాలకు నిలయం కళాత్మకమైన ముగ్గువిజ్ఞాన దాయకంపిల్లలకుముగ్గులునేర్పిస్తే వారిలో సృజననైపుణ్యం పెరుగుతుందిముగ్గు వేస్తే మెదడు కణాలు పునరుజ్జీవితమైతాయి ముగ్గు ద్వారా ఐక్యూమోటార్ స్కిల్స్మైండ్ ఫుల్ నెస్మెరుగుపడుతుంది చూపు స్పర్శఇంద్రియాలను మధ్య సమతుల్యతా సాధనం ముగ్గుముగ్గు ఏకాగ్రతను పెంచేదివ్యమైన మెడిటేషన్ ముగ్గుతో మెదడు సామర్థ్యం పెరిగిరక్త ప్రసరణ మెరుగుపడుతుంది ముగ్గుతో ధారణ శక్తి పెరిగి ప్రశాంతత చేకూరుతుంది. ఇరుగు పొరుగు వారితో కలిసి వేసే ముగ్గుసామాజిక సంబంధాలు మెరుగు పడతాయి

# ఈర్ల రాజుకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన అమీన్పూర్ మున్సిపల్ కాలనీవాసులు

**-బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజును పటేల్ గూడా కాలనీవాసులు .**

**-శాలువాతో సన్మానించి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.**



అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పటేల్ గూడా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కాలనీ నాయకులు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు కాలనీ మిత్రులతో ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ మీ అందరికీ మరియు కాలనీ ప్రజలకు కమన పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు మీరు నా పట్ల చూపిస్తున్న అభిమానానికి రుణపడి ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల సెక్రెటరీ నిమ్మల శ్రీధర్ రెడ్డి.శ్రీకాంత్ యాదవ్. రవి.సుబ్బారెడ్డి.సందీప్. సుబ్రహ్మణ్యం.శశి.వెంకట శివ. కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# విఠల్ సాయన్న ఆస్పత్రి పేరులో "యాదవ" నామకరణకు కృషి



మన కురుమ గొల్ల ముద్దుబిడ్డ ముంబై నిర్మాణంలోవిఠల్ సాయన్న ప్రముఖ పాత్ర ఉందన్న విషయం విధితమే. థానే జిల్లా సిటీలో 1936లో సాయన్న సామాన్యప్రజల కోసం హాస్పిటల్ నిర్మించారు. దీనికి అనుకోని నర్సుల కోసం వసతి గృహం, ధర్మశాలలను కూడా నిర్మించిన ఘనత ఉంది. దీనికి అప్పట్లో "వి.సా థానే జిల్లా ఆస్పటల్" అని పేరు పెట్టారు. అయితే గత రెండేళ్ల నుంచి అట్టి ఆసుపత్రి పునరుద్ధరణలో ఉండడం వల్ల గత ఏడాది నుంచి తీన్ హాథ్ స్థలంలో ఈ వేడుకలు జరుతున్నాయి. మంగళవారం "విఠల్ సాయన్న యాదవ్ జయంతి ఉత్సవ సమితి" ఆధ్వర్యంలో అదే ప్రణగంలో ఆయన 159వ జయంతి ఘనంగా నిర్వహించారు. గత 16ఏండ్ల నుంచి జన్మదిన వేడుకలు జరుపుతూనే, అదే సమయంలో ఆసుపత్రి పేరులో "వి.సా" కు బదులుగా "విఠల్ సాయన్న"గా నామకరణం చేయాలని సమితి సభ్యులు సంబంధిత అధికారులకు వినతి పత్రాలిచ్చారు. అనంతరం అది రూపుదాల్చింది. ఇందులో ఆస్పత్రి డా. కైలాస్ పవార్ తోసహా భోగ సుదర్శన్ పద్మశాలి, మిలింద్ సెలార్, సిరిమల్లె శ్రీనివాస్, మూలనివాసి మాలజీ తదితర్ల కృషివుంది. నేటీ కార్యక్రమంలో స్టేజిపై ఫ్యామిలీ సభ్యులైన జగన్నాథ్ ఎన్.యాదవ్, లలీత ఎచ్.యాదవ్, హితేంద్ర ఎచ్.యాదవ్, దిగంబర్ వి.యాదవ్ లతోపాటు వక్తగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ కైలాస్ పవార్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెలలో నూతన హాస్పిటల్ భవ్యదివ్యంగా రూపుదిద్దుకొని ప్రారంభం కానున్నదని, ఆసుపత్రి పేరులో "యాదవ్" పదం జోడిస్తూ "విఠల్ సాయన్న యాదవ్ థానే సివిల్ హాస్పిటల్" గా బోర్డు పెట్టనున్నామని, విగ్రహం తోపాటు ఆయన చరిత్రను ప్రజలకై ఏర్పాటు చేయనున్నామని సభ ముఖాన హామీచ్చారు. డాక్టర్ విలాస్ సాల్వే సాయన్నపై ఓ పద్యం ఆలపించారు. జిల్లా అడిషనల్ సివిల్ సర్జన్ డా. ధీరజ్ మహాన్గాడే, డా. మృణాళిని, "సమితి" ప్రముఖుడైన బోగ సుదర్శన్, అనసూయ బోగ, మిలింద్ సెలార్, బొమ్మకంటి లక్ష్మణ్, నడిగొట్టు శ్రీనివాస్, ఎన్.గణేష్ నాయి, ఎన్.తిరుపతి నాయి, మహేసుల సాగర్, విలాస్ మోరె, సభకు మూలనివాసి మాలజీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# హరిదాస్ ను సత్కరించిన ముదునూరి

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం హరిదాసు ను సత్కరించిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఆ% ప్రత్తిపాడు నియోజకవర్గహా వైయస్సార్ సిపిహానాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయా కార్యక్రమాల్లో భాగంగా హరిదాసు ను సత్కరించ కోవలసిన బాధ్యత మన పై ఉందన్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో ప్రతి గ్రామంలో హరిదాసులు గోవింద నామాలతో తెల్లవారుజామునుండే గ్రామాల్లో గోవింద నామాల స్మరిస్తూ వారి ఆధ్యాత్మిక భావంతో కొనసాగడం అభినందనీయమన్నారు.. హరిదాసులకు ఆదరణ కోల్పోకుండా హరిదాసులను సత్కరించుకొని వారికి సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.హరిదాసు కు ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి నగదు, రెండు జతలు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి , కోలా తాతబాబు , పోకనాటి వెంకటేశ్వరరావు , బొల్లు నాగేశ్వరరావు , జువ్వల దొరబాబు , దొడ్డిపట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ జిల్లాలో ముగిసిన సంక్రాంతి పండుగలు

కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో సంక్రాంతి పండుగలో సంతోష వ్యక్తం చేసిన మాదవ పట్నం గ్రామ ప్రజలు భోగిమంటలతో ఆరదాసు గజ్జలతో గంగిరెద్దుల గంతులతో కోడిపందాలతో గుండటలు పిల్లల నృత్యాలతో ఆటపాటలతో కొత్త బట్టలు వేసుకుని సంక్రాతి పండుగను ఎంజాయ్ చేసారు భోగి మంట వేయడం వల్ల గ్రామంలో ప్రతి ఒక్కరూ కష్టాలు బాధలు అన్నీ కూడా మంటల్లో కాలిపోతాయని పెద్దలు ఘోరం పెద్దలు అని కొంతమంది ప్రజలు చెప్తున్నారు దీంతో భోగి మంట ద్వారా భోగయోగాలతో సుఖ సంతోషం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్న మాధవపట్నం ప్రజలు భోగి మంటల వెలుగుతో జీవితములో వెలుగు నింపాలని భోగి సంక్రాంతి కనుమ పండుగలు ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని కోరుకుంటున్న మాధవపట్నం ప్రజలు